# సాహితీ సౌరభం

( సినిమా - రచయితలు - పుస్తక సమీక్షలు -
ముందు మాటలు -ఇంటర్వ్యూలు - లేఖలు )



తుమ్మేటి రఘోత్తమరెడ్డి

# సాహితీ సౌరభం

(సినిమా వ్యాసాలు - రచయితల స్మృతులు - పుస్తక సమీక్షలు - ముందుమాటలు - ఇంటర్వ్యూలు - లేఖలు)

## తుమ్మేటి రఘోత్తమరెడ్డి

సౌభాగ్య ప్రచురణలు

4-45/2, నాలుగోవీధి, బాబానగర్,
నారపల్లి గ్రామం, వెంకటాద్రి పోస్ట్: ఘట్‌కేసర్ మండలం
రంగారెడ్డి జిల్లా, భాగ్యనగరం - 500 088
తెలంగాణ రాష్ట్రం.
సెల్: 90001 84107

# సాహితీ సౌరభం

**(సినిమా వ్యాసాలు - రచయితల స్మృతులు - పుస్తకసమీక్షలు - ముందుమాటలు - ఇంటర్వ్యూలు - లేఖలు)**

**రఘోత్తమరెడ్డి**


ప్రచురణ సంఖ్య : 4

ముద్రణ : 2014



© Thummeti RaghothamReddy



ముఖచిత్ర అలంకరణ: లింగాధర్, 98484 62800

అక్షరాల కూర్పు : కరుణ (మంజీర గ్రాఫిక్స్, 99892 06397)

వెల : రూ.100


**ప్రతులకు;**


- తుమ్మేటి రఘోత్తమరెడ్డి - 9000184107
  ఇంటి నెం: 4-45/2, బాబానగర్,
  నారపల్లి గ్రామం, వెంకటాద్రి పోస్ట్,
  ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా,
  భాగ్యనగరం - 500 088, తెలంగాణ రాష్ట్రం.


- నవోదయ బుక్‌హౌస్,
  కాచిగూడ, భాగ్యనగరం


- www. thummeti raghothama reddy.com
- ఈ బుక్ కోసం: kinige.com (కినిగె.కామ్)
- ThummetiRaghothamaReddy@gmail.com

## పాఠక మిత్రులకు,

- గోదావరిఖని ఫిలిం సొసైటీ కార్యక్రమాల ప్రచారం కోసం ఆ రోజుల్లో రాసిన మూడు కరపత్రాలను చేర్చాను. అంతకుమించి సినిమా గురించి నేను రాయలేదు.
- నేను ఎరిగిన రచయితలు చనిపోయిన సందర్భాల్లో, వారిని నేనెరిగిన కోణంలోంచే కొద్దిగా రాసాను మినహా, వారివారి సాహిత్య కృషి గురించి వివరంగా నేను రాయలేదు. విశ్వనాథరెడ్డిగారి గురించి 'నా రచనా నేపథ్యంలో' రాసిన భాగాన్ని, ఒక ప్రత్యేక సంచిక కోసం వారడిగితే, విస్తరించి రాసి పంపాను. దాన్ని కూడా ఇందులో చేర్చాను.
- ముందుమాటలు కూడా మిత్రుల ఒత్తిడిని కాదనలేక, పరిచయాల వంటివి రాసానుకాని, పుస్తకాలకు విపులమైన ముందుమాటలు కాదు. అట్లాగే కొన్నిపుస్తక సమీక్షలు కూడా.
- మూడు ఇంటర్వ్యూలను, మరో నాలుగు చిన్న లేఖల్ని ఇందులో చేర్చాను, ఆసక్తిగల పాఠకమిత్రుల కోసం.
- కాళోజి, మధురాంతకం సదాశివుడు (గోదావరిఖని కవి) వంటివారి గురించి రాయాల్సిందికాని, రాయలేకపోయాను.

*తుమ్మేటి రఘోత్తమరెడ్డి*

*జూన్, 2014, నారపల్లె, భాగ్యనగరం*

# ఇందులో..

## సినిమా

1. మన మెదళ్లలోకి విషాన్ని ఎక్కించుకుంటున్నాం! 7
2. 'రంగుల కల' బి.నర్సింగరావుగారి సినిమా గురించి 10
3. గోదావరిఖని ఫిలిం సొసైటీ గురించి... 12

## రచయితల స్మృతులు

4. రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు 16
5. పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు 21
6. శ్రీకేతు విశ్వనాథరెడ్డిగారు 25
7. మధురాంతకం మహేంద్రగారు 29
8. భూషణంగారు 33
9. సామల సదాశివగారు 36
10. శ్రీకాళీపట్నం రామారావుగారు 40

## పుస్తక సమీక్షలు

11. వనజగారి 'అడవి పుత్రిక' నవల 43
12. సువర్ణముఖిగారి 'శ్రీకాకుళం కథ'లు 46
13. జి.కల్యాణరావు గారి 'నేనేమడిగానని' కథా సంకలనం 49
14. పి.వి.నరసింహారావుగారి 'లోపలి మనిషి' నవల 52

## ముందుమాటలు

15. భూమిక కథాసంకలనం కోసం పబ్లిషర్స్ నోట్ 56
16. భూమిక కథాసంకలనం 57
17. గోదావరిఖని కవులు 64

18. నల్లూరి రుక్మిణిగారి 'జీవనస్పర్శ' కథా సంపుటం 65
19. ఎలికట్టె శంకరరావుగారి 'జారుడు బండ' కథా సంపుటం 67
20. ఓదెల వెంకటేశ్వర్లు గారి 'కడుపుకోత' కథా సంపుటం 70
21. కరుణగారి 'తాయమ్మ కథ మరికొన్ని కథలు' కథా సంపుటం 71
22. విరసం వారి 'కథల పంట' కథా సంకలనం 72
23. హనీఫ్‌గారి 'పడమటినీడ' కథా సంపుటం 77
24. పి.సరస్వతిగారి 'శిశిరధ్వని' కవితా సంపుటం 78
25. పూడూరి రాజిరెడ్డిగారి 'రియాలిటీ చెక్' సంపుటం 80
26. కూతురు రాంరెడ్డిగారి 'కాలుతున్న కట్టెలు' కథా సంపుటం 82
27. శిరంశెట్టి కాంతారావుగారు 84

**ఇంటర్వ్యూలు**

28. మాండలికం కథ, గుండెగుండెనీ పలకరిస్తోంది – అఫ్సర్ 87
29. కొత్త రూపాల గురించి ఆలోచించాలి – వారాల ఆనంద్ 90
29. కాలానుగుణంగా సాహిత్య రూపాలను మార్చుకోవాలి – సి.ఎస్.రాంబాబు 93

**లేఖలు**

30. ఓటర్లను అవమానించడం, మేధావులకు తగునా 101
31. మేడారంపై అందరూ ఆలోచించాలి 102
32. శ్రీకృష్ణ కమిటీకి ఒక విజ్ఞప్తి 103
33. వాతావరణ శాఖకు ఒక సూచన 103
34. స్వపరిచయం 104
35. అవార్డులు 105
36. కథలు ప్రచురించబడిన వివిధ సంకలనాలు 106
37. అనువాద కథలు ప్రచురించబడిన వివిధ కథా సంకలనాలు 110

# సినిమా

# మన మెదళ్లలోకి విషాన్ని ఎక్కించుకుంటున్నాం!!

సినిమా ప్రేక్షకులయిన శ్రామిక సోదరులకు!

ఈ రోజుల్లో సినిమాలు చూసి జనం చెడిజతున్నారనే విషయం కొందరు ఒప్పుకోకపోయినా, ఎక్కువమంది ఒప్పుకొంటున్న విషయం. అయితే జనజీవితం రోజురోజుకు మరింత చెడిపోవడానికున్న కొన్ని ముఖ్యమైన కారణల్లో, సినిమా ఒకటి.

సినిమాలు బాగాలెవ్వని తెలిసికూడ ఎందుకు చూస్తున్నారని మనం ఎవరినయినా అడిగితే, 'ఏదో కాలక్షేపానికి' అని జవాబిస్తుంటారు. కాలక్షేపం కోసం ఎవరయినా విషం తాగుతారా? కాని మనం చూసే ఎక్కువశాతం సినిమాల వల్ల అదే పని చేస్తున్నాం. నిజంగా మనకు తెలియకుండానే, మన మెదళ్లలోకి విషం ఎక్కించుకుంటున్నాం.

రాత్రనక, పగలనక బొగ్గు గనుల్లో, ఫ్యాక్టరీలలో, వర్క్‌షాపులలో యింకా అనేకచోట్ల, రెక్కలుముక్కలు చేసుకొని శ్రామికులు ఇళ్లకు చేరేసరికి బాగా అలసిపోతారు. ఓపిక నశించిపోతుంది. వీటికితోడు కార్మికులు నివశించే ప్రాంతాలుకూడ, మురుగు కాల్వలతో, ఇరుకు సందులతో, ఎంత అధ్వాన్నంగా వుండటంవల్ల, కార్మికులు మరింత అసంతృప్తికి గురిఅవుతారు. చేసిన కష్టం మరిచిపోయేలా హాయిగా ఇంటివద్ద వుండే పరిస్థితి లేకపోయేసరికి అనేకమంది ఆ కష్టం మరిచిపోవడానికి ఆ బాధలు గుర్తుకు రాకుండ చేసుకోవడానికీ తాగడానికి ఇష్టపడతారు. ఆ తరువాత అది బలహీనతగా మారుతుంది. అదేవిధంగా రంగుల ప్రపంచంలో తిప్పే సినిమాల్లోకి దూరిపోతుంటారు. నిత్యజీవితంలో మనకు ఎదరయ్యే

సమస్యలను ఎదుర్కోకుండా, యుద్ధరంగంలో శత్రువును చూసి పారిపోయే సైనికుడిలా, మనం సినిమా హాల్లోకి వెళ్లి కూర్చుంటున్నాం.

స్కూళ్లలోను, హాస్పిటళ్లలోను, ఆఫీసుల్లోను ఇంకా అనేక జీవనరంగాలలో పని చేస్తున్నవారు, తీవ్రమైన మానసిక వత్తిడికి లోనయి, విశ్రాంతి పొందడం కోసం కూడా విధిలేక సినిమాలు చూస్తుంటారు.

మరి మనం చూసే ఎక్కువ శాతం సినిమాల్లో చూపించేదేమిటి? మన తల్లుల పట్లా, తోబుట్టువుల పట్లా, మనతో కలిసి జీవితాంతం నడిచే మన స్త్రీలపట్లా ఎంతో అసభ్యంగ అనాగరికంగా చిత్రించి చూపిస్తారు. కుట్రలు పన్నుకోవడం, దోపిడీలు చెయ్యడం, దొంగతనాలు చెయ్యడం, మానబంగాలు చెయ్యడం, నిర్దాక్షిణ్యంగ హత్యలు చేసుకోవడం, మనిషిమీద మనిషికి ప్రేమ అభిమానం లేనట్టుగా చూపించడం సినిమా అంటే ఒక హీరో, హీరోయిన్, విలన్, డ్యాన్సర్ అర్థంపర్థంలేని నాలుగు ఆంకచెండాలపు పాటలు, అయిదు ఫైటింగ్ సీన్లు కలిపి తీసి, మన మొఖాన పారేస్తుంటే సహించి చూస్తున్నాం.

సరె మనమంటె ఎలాగో చూస్తున్నాం. ఇటువంటి చెత్త సినిమాలు చూడటం వల్ల మన పిల్లలు ఏం కానున్నట్టు? వాళ్ల చిన్నారి లేతమనసుల్లో ఆ సినిమాలు విషభీజాలు నాటవా? చదువులు ఎగ్గొట్టడం, సినిమాలు చూడటం అందులోని బూతుపాటలు పాడటం అలాగే దొంగతనాలు చెయ్యాలనుకోవడం, పనిపాట లేని తిరుగుబోతులుగా జులాయిగాళ్లుగ, వీధిగూండాలుగా మారడం మనకు తెలియని విషయం కాదుగద! వాళ్లకు మంచి సినిమాలు చూపించకుండా మనం నిర్లిప్తంగా వుండిపోవడం ఎంతమాత్రం క్షమించరాని విషయం. ఎవరో పెద్దమనిషి అన్నట్టు మనం ఏం నేర్చుకుంటున్నామన్నది కాదు ముఖ్యం, మన పిల్లలకు ఏ సంస్కృతిని నేర్పిస్తున్నామన్నది ఆలోచించాలి.

సమాజంలోని అసమానతల గురించిగాని, అసమానతలకు గల మూల కారణాల గురించిగాని ఈ సినిమా ఎన్నడు సరిగా మనకు చూపించలేదు. అసమానతలతో నిండిన మన సమాజాన్ని మరికొంత కాలం పదిలంగ కాపాడే నీతినియమాలను, ధర్మసూత్రాలను ప్రేక్షకుని బుర్రలోకి ఎక్కిస్తారేతప్ప, సకల సంపదలను తయారు చేస్తూ కూడా పేదరికంలో మగ్గుతున్న కోటానుకోట్ల రైతుల గురించి, కార్మికుల గురించి ఏనాడూ సరిగా మన సినిమా చూపించలేదు. దానికి కారణం, మన సినిమా రంగం పెట్టుబడి పెట్టగలిగిన ధనికుల చేతుల్లో వుండటమే.

ఇన్ని దుర్లక్షణాలు కలిగిన సినిమాల్ని చూస్తూ భరించడం ఎంత తప్పో, మంచి సినిమాల్ని చూడకుండా వుండడం కూడా అంతే తప్పు. మరి మంచి సినిమాలు ఎక్కన్నించి వస్తున్నట్టు? దానికి జవాబు ఏమంటే సమాజంలో మంచి-చెడు నిరంతరం ఏదో ఒక స్థాయిలో ఘర్షణ పడుతున్నట్టే మన సినిమాల్లో కూడా కొన్ని మంచి సినిమాలు వచ్చాయి. 'మాలపిల్ల' సినిమా మొదలుకొని 'మా భూమి' దాక. అయితే అటువంటి సినిమాల్ని చూసి సరిగ ఆదరించకపోవడం వల్ల ఎక్కువ మంచి సినిమాలు రాలేకపోయాయి. అందువల్ల మంచి సినిమాలను చూసి ఆదరించి ప్రోత్సహించాలనే మంచి ఉద్దేశ్యంతో మన దేశంలో చాలా సంవత్సరాల క్రితమే 'ఫిలిం సొసైటి' ఉద్యమం మొదలయింది. ఆలస్యంగానే అయినా దాదాపు ఆరు సంవత్సరాల క్రితం మన గోదావరిఖనిలో కూడా 'గోదావరిఖని ఫిలిం సొసైటి' ఏర్పడ్డది. సుమారు వందకు పైచిలుకు అనేక అవార్డులు పొందిన గొప్ప చిత్రాలను చూపించడం జరిగింది. ప్రతి సంవత్సరం నవంబర్ 14 సందర్భంగ పిల్లల కోసం బాలల చలన చిత్రోత్సవాలు, మహిళ చిత్రోత్సవాలు జరపడం కూడా గోదావరిఖని ఫిలిం సొసైటీ నిర్వహిస్తోంది. అయితే ఈ ఫిలిం సొసైటీకి ప్రేక్షకుల సహకారం ఇంకా ఎక్కువ కావాలి. అందుకని ఎప్రిల్ 18 సాయంత్రం RCOA క్లబ్‌లో (న్యూ అశోక్ టాకీసు దగ్గర)లో 'రంగులకల' సినిమాతో ప్రారంభం కానున్న 1987-88 సంవత్సరానికి గాను ఫిలిం సొసైటీలో సభ్యులుగా చేరండి, చేర్పించండి. మంచి చిత్రాలు చూటానికి వున్న ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. ఫిలిం సొసైటీల సభ్యులు కండి. దేశదేశాల ప్రజల జీవన విధానాన్ని పరిశీలించండి. ఫిలిం సొసైటీ మీది - దీన్ని బతికించుకోవాల్సిన బాధ్యత మీది, మీ అందరిది.

వివరాలకు : బండారి కిష్టయ్య పాన్‌షాప్, గోదావరిఖని గారిని సంప్రదించండి.

*(గోదావరిఖని ఫిలిం సొసైటీ కోసం రాసిన కరపత్రం)*

***(గోదావరిఖని ఫిలిం సొసైటీ (1987))***

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sahiti+Sourabham**

* * *